నమస్తే తెలంగాణ
హనుమకొండ
5 వరంగల్, బుధవారం 23 ఏప్రిల్ 2025 HANUMAKONDA

# సభకు వచ్చేలా చైతన్యం చేయాలి

- 25 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి/కరీమాబాద్/ఐనవోలు, ఏప్రిల్ 22 : బీఆర్ఎస్ ఉద్యమ పోరాటాలు, గత పదేండ్లలో అందించిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు విడమరిచి చెబుతూ బహిరంగ సభకు వచ్చేలా చైతన్యవంతులను చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం రాయపర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అలాగే వరంగల్ 43వ డివిజన్‌లో సభ కోసం తరలిరావాలని ప్రచారం చేపట్టారు. గోడలకు వాల్‌పోస్టర్లు అతికించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు ప్రజలను తెలంగాణ ఉద్య మ స్ఫూర్తితో తరలించాలని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, కర్ర రవీందర్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, బద్ధం వేణుగోపాల్‌రెడ్డి, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, కుందూరు యాదగిరిరెడ్డి, చిలువేరు సాయిగౌడ్, చందు రామ్‌యాదవ్, ఉబ్బని సింహాద్రి, సంకినేని ఎల్లస్వామి, పోలెపాక భిక్షపతి, చందు సతీష్‌యాదవ్, గబ్బెట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు: కక్కిరాలపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

### 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ కంజర్ల రమేశ్, మాజీ ఉపసర్పంచ్ బొల్లం ప్రకాశ్‌తో పాటు సుమారు 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి దయాకర్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ బోగస్ మాటలు చెప్పి ప్రజలను బోల్తా కొట్టించిన కాంగ్రెస్ పార్టీని తొందరలోనే బొందపెట్టే రోజులు వస్తాయన్నారు. పార్టీలో చేరిన వారిలో కాటబోయిన కుమారస్వామి, గాడుదల లింగయ్య, చిర్ర రాజేందర్, తల్లపెల్లి నాగరాజు, మడ్లపల్లి రాజు, ఆరూరి అరుణ్, నూనె సాంబరాజు, జోగు సతీశ్, జోగు రమేశ్, ఆరూరి లలిత, ఆరూరి పూల, బర్ల సుమలత, అరూరి అనిత తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపల్లి చందర్‌రావు, మండల కన్వీనర్ తంపుల మోహన్, మండల ఇన్‌చార్జి గుజ్జ గోపాల్‌రావు, మాజీ సర్పంచ్ సురేశ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమయ్య, నాయకులు దేవదాసు, రఘువంశీ, కొంరయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తలసాని, పక్కన ఎమ్మెల్సీలు పోచంపల్లి, తక్కళ్లపల్లి, ఎమ్మెల్యే గోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు వాసుదేవరెడ్డి, సతీశ్‌రెడ్డి, నాగుర్ల , బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లు

# దేశం అబ్బురపడేలా కేసీఆర్ పాలన

## పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- 6 గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం : ముఠా గోపాల్, ముషీరాబాద్ ఎమ్మెల్యే
- 2వేల మంది వలంటీర్లతో సేవలు : దాస్యం వినయ్‌భాస్కర్, జిల్లా అధ్యక్షుడు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 22 : తెలంగాణ ప్రజలే కాకుండా యావత్ దేశం అబ్బురపడేలా కేసీఆర్ పాలన సాగిందని, పదేళ్లలో ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉన్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఎల్కతుర్తి సభ ప్రాంగణాన్ని మంగళవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. సభ ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయని, కుంభమేళాను తలపించేలా సభ జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అనేక రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్‌కు ఉన్న ప్రత్యేకత వేరని, తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. 1969లో తెలంగాణ మూామెంట్ జరిగి, ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో 400మంది అమరులయ్యారని గుర్తుచేశారు. 1972 పార్లమెంట్ ఎన్నికల్లో 11 స్థానాలు గెలిచినప్పటికీ జాతీయ పార్టీల ముందు లొంగిపోయారని విమర్శించారు.

తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కళ్లారా చూసిన తర్వాత తెలంగాణ వస్తేనే ఈ ప్రాంతం బాగుపడుతుందని డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి 2001లో కేసీఆర్ గులాబీ జెండా పట్టుకున్నారని చెప్పారు. మలిదశ ఉద్యమానికి కేసీఆర్ నాయకత్వం వహించి అనేక ఉద్యమాలు, మార్చ్‌ఫాస్ట్‌లు, సకలజనుల సమ్మె ఇలా అనేక రీతుల్లో ఉద్యమాన్ని నడిపారని వివరించారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తుండగా అరెస్టు చేసి ఖమ్మం జైలుకు పంపారన్నారు. తర్వాత నిమ్స్‌లో కూడా ఆమరణ దీక్ష చేస్తుండగా దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రకటన చేసిందన్నారు. కానీ తెలంగాణ తాము ఇచ్చామని చెప్పుకుంటున్నారని, రాష్ట్రాన్ని ఎవరూ ఇవ్వలేదని, తెలంగాణ సమాజాన్ని మేలుకొలిపి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లి దశదిశలా ఉద్యమాన్ని వ్యాప్తిచేసి స్వయంపాలన కావాలనే లక్ష్యంతో కేసీఆరే తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉన్నారని, దేశం అబ్బురపడేలా పాలన చేశారని కొనియాడారు. సమావేశంలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకన్న, వాసుదేవారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, పార్టీ మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగెడ మహేందర్, ఎల్తూరి స్వామి, తంగెడ నగేశ్, గొల్లె మహేందర్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, వేముల శ్రీనివాస్, గుండేటి సతీశ్, జడ్సన్, రాజేశ్వర్‌రావు, కోరె రాజుకుమార్, చిట్టిగౌడ్ పాల్గొన్నారు.

### ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం

ఆరు గ్యారెంటీలు, 420 మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజల్ని నిలువునా ముంచింది. అందుకే ప్రజలు ఛీకొడుతున్నారు. కేసీఆర్ రజతోత్సవ సభ పెడుతున్నారంటే ప్రజలంతా సభకు రావడానికి ఉవ్విళ్లూరుతున్నారు. ఎన్నో ఏండ్లు పోరాడినా రాని తెలంగాణను కేసీఆర్ అకుంఠిత దీక్షతో పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించారు. సాధించిన తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు జనరంజక పాలన అందించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా చేశారు. రాష్ట్రంలో మళ్లీ కరంటు కోతలు మొదలయ్యాయి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు.

– ముఠా గోపాల్, ముషీరాబాద్ ఎమ్మెల్యే

### 2వేల మంది వలంటీర్లతో సేవలు

రజతోత్సవ బహిరంగ సభకు వచ్చే లక్షలాది మంది ప్రజలకు సేవలందించేందుకు 2వేల మంది గులాబీ సైనికులను సిద్ధం చేశాం. ఎల్కతుర్తిలో సభా నిర్వహించాలని అనుకున్నప్పుడు రైతులు స్వయంగా ముందుకు వచ్చి 1500 ఎకరాల భూములను ఇవ్వడం సంతోషకరం. సభికుల కోసం సుమారు లక్షా 50వేల కుర్చీలు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను సైతం సిద్ధం చేస్తున్నాం. వివిధ రూట్ల వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాలను గుర్తించి ఏ నియోజకవర్గానికి ఎక్కడ పార్కింగ్ కేటాయించామో చూపిస్తున్నం. రెండు రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేస్తాం.

– దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే రాజయ్య

# కడియంకు కర్రు కాల్చి వాత పెడతరు

- ప్రపంచంలో మేటిగా నిలువనున్న రజతోత్సవ సభ
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

వేలేరు, ఏప్రిల్ 22: బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నియోజకవర్గ ప్రజలే కర్రు కాల్చి వాత పెడతారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరులో మండల ఇన్‌చార్జి ఇట్టబోయిన భూపతిరాజు ఆధ్వర్యంలో వేలేరు, పీచర, మద్దెలగూడెం, సోడషపల్లి, మల్లికుదుర్ల గ్రామాల్లో నిర్వహించిన సభ సన్నాహక సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభ ప్రపంచ మేటి సభల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ సభ కు పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మద్దెలగూడేనికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకుడు హనుమకొండ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా రాజయ్య గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో ఉమ్మడి మండలం మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ సంపత్, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, కో ఆప్షన్ మాజీ సభ్యుడు జానీ, మండల కో ఆర్డినేటర్ సురేశ్, మండల ఇన్‌చార్జిలు మేక సంతోష్, మంద యాదగిరి, వెంకట్‌గౌడ్, బొల్లు చంద్రమౌళి, మండల అధికార ప్రతినిధి రాజు, ప్రభాకర్, పోలు తిరుపతి, విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

# సభకు ప్రచార అనుమతులు ఇవ్వాలి

## గ్రేటర్ కమిషనర్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్ల వినతి

వరంగల్, ఏప్రిల్ 22 : ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నగరంలో ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు ఏర్పా టు చేసేందుకు అనుమతివ్వాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కోరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసిన వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ సభ కోసం పార్టీ ఆధ్వర్యంలో వాల్ పెయింటిం గ్స్, సిక్కర్లు, బంటింగ్ ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సభ పూర్తయే వరకు తొలగించకుండా ఆదేశాలివ్వాలని కమిషనర్‌ను కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, సిద్దం రాజు, ఆవాల రాధికారెడ్డి, బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత, నాయకులు మసూద్, రాజు, నర్సింగరావు తదితరులు ఉన్నారు.







